


# నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**సుబ్బారావు** పుచ్చకాయని కొంటూ, దాన్ని చెవిదగ్గరగా ఉంచుకుని నెమ్మదిగా వేలితో కొట్టాక, తలవూపి దాన్ని కొన్నాడు.

పక్కనున్న సుబ్బలక్ష్మి అడిగింది, ఎందుకలా చేశారని.

"నాకు తెలీదు.. పుచ్చకాయని అలాచేసి కొనకపోతే చుట్టుపక్కల ఉన్నవాళ్ళు, దాన్ని అమ్మేవాడు నేను పుచ్చకాయని పరీక్షించకుండా తీసుకుంటున్నాననుకుంటారని అలా చేస్తుంటాను.." చెప్పాడు సుబ్బారావు.

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**సురేంద్ర** స్కౌట్స్‌లో చేరాడు. స్కౌట్ సూత్రాల ప్రకారం రోజుకో మంచి పని చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ రోజు వాళ్ళ నాన్నగారితో - "ఈ రోజు నేనో మంచి పనిచేశానండీ" అన్నాడు.

"ఇంత పొద్దున్నే ఏం చేశావురా"

"మన పక్కింటి రంగనాథంగారు ఏడుగంటల రైలుకి టైమయిపోయిందని పరుగెడుతున్నారు. పాపం సరిగా టైంకి అందుకోరేమోనని మన టామీని ఆయన మీదికి వదిలాను. అంతే! సరిగ్గా పదినిముషాలకు ముందే రైలెక్కేశారు" అన్నాడు సురేంద్ర.

🦋🦋🦋

**"ఏమండీ!** మీకు రోజూ ఇలాగే చక్కగా వంటచేసి పెడతాను గాని నాకేం బహుమతి ఇస్తారో చెప్పండి ముందు"

"నేనిచ్చే ముందే ఇలాగేవండితే, అది నేను తింటుంటే నెలరోజుల్లో నా ఇన్సూరెన్స్ తాలుకు డబ్బు నీకు బహుమతిగా వస్తుంది. చాలా"

🦋🦋🦋

**చిన్న తరహా** పరిశ్రమ స్థాపించిన రామారావుని ఓ స్నేహితుడు "ఎలా వుందిరా లైఫ్. నీకేం సర్వస్వతంత్రుడివి. నీకు నువ్వే బాస్‌విగా ఇప్పుడు" అని పలకరించాడు.

"అవును. నా ఆఫీస్ ముందే నా కారు ఎందువల్ల పార్క్ చేయకూడదో ట్రాఫిక్ పోలీసులు పాపం చెబుతారు. సేల్స్‌టాక్స్ అధికారులు. జమాఖర్చుల పుస్తకాలు ఎలా రాయాలో చెబుతారు. ఏ కాలంలో ఎంత డబ్బు నిలవచేయాలో బ్యాంకు వాళ్ళు చెబుతారు. ఎలాంటి వస్తువులు తయారు చేయాలో మా డీలర్లు చెబుతారు" అని స్వతంత్ర జీవితాన్ని చెప్పుకున్నాడు రామారావు.

🦋🦋🦋

**"ఇంతకీ** నువ్వనేదేమిటి? నిన్ను పెళ్ళిచేసుకోడానికి చాలామంది ముందుకొచ్చారంటావ్. అంతేనా?" కోపంగా అన్నాడు భర్త.

"అవును. చాలా మంది వచ్చారు" మరింత గర్వంగా అంది భార్య.

"అయితే అలా వచ్చినవాళ్ళలో మంచి వెధవనే చూచి పెళ్ళిచేసుకోలేకపోయావు"

"నేను చేసిన పని అదేగదండి"

**కాగితాలు** ముందేసుకుని, పెన్ను పట్టుకుని బుద్ధిగా కూర్చున్న విద్యార్థులకి ఎకనామిక్స్ ప్రొఫెసరుగారు ప్రశ్నాపత్రాలు పంచారు. ప్రశ్నలు చదివిన విద్యార్థి ఆశ్చర్యంగా "సార్? ఇదేమిటి అన్నీ గతసెమిస్టర్ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలే వున్నాయి" అన్నాడు.

"ఫర్వాలేదు లేవయ్యా! ఈ సారి ఆ ప్రశ్నలకు జవాబులు మార్చేశాంగా. రాయండి. రాయండి" అన్నారు ప్రొఫెసరు సగర్వంగా.

**రాజ బహద్దూర్** రాజారావుగారు మ్యూజియం తిలకించడానికి వేంచేశారు సెక్రెటరీతో సహా! ఉత్సాహంగా సిగరెట్ కాలుస్తూన్న రాజారావుగారి దగ్గరికి ప్రదర్శనశాల ఉద్యోగి వచ్చి "ఇక్కడ సిగరెట్లు కాల్చకూడదండీ. కాలిస్తే 50 రూపాయలు జరిమానా కట్టాల్సి వస్తుంది" అని హెచ్చరించాడు. రాజారావు జేబులోంచి ఓ వందరుపాయల నోటు తీసిచ్చాడు. ఉద్యోగి నోటు తీసుకుని "చిల్లరలేదండీ" అన్నాడు.

"ఇదిగో సెక్రటీ! చిల్లర లేదట నువ్వూ ఓ సిగరెట్ కాల్చు. ఇంద" అంటూ ఓ సిగరెట్ అతని చేతిలో పెట్టారు రాజారావుగారు.

**"ఎంతైనా** మన వెంకట్రామయ్యది గట్టి బుర్రనుకో"

"ఏం? ఏం చేశాడు?"

"వాళ్ళన్న బోలెడు డబ్బు పెట్టి తమ సినిమా హాలుకు ఎయిర్ కండిషనింగ్ పెడదామంటే దండగని ఆపించేశాడు. తర్వాత ఓ కొత్త అయిడియా కనిపెట్టాడు. వేసవికాలంలో భయానక చిత్రాలు తెప్పిస్తే ఆ దృశ్యాలను చూస్తున్న ప్రేక్షకుల రక్తం ఎయిర్ కండిషన్ అవసరం లేకుండానే చల్లబడి పోతుందన్నాడు. అలాగే చలికాలంలో సెక్స్ సినిమాలు చూపిస్తే వళ్ళు వేడెక్కిపోతుంది. ఇంక ఎయిర్ కండిషనింగ్ ఎందుకని అన్నాట్ట."

**ఒక భారతీయ** సెన్సార్ ఆఫీసర్ జపాన్ పర్యటన కెళ్ళాడు. ఓసారి గైడ్‌ను తీసుకుని కార్లో బయల్దేరాడు. ఒకచోట కొలనులో స్త్రీలు నగ్నంగా స్నానాలు చేయడం కనిపించింది. చాలాసేపు కన్నార్పకుండా ఆ దృశ్యాన్నే చూస్తుండిపోయిన ఆఫీసరుగారు గైడ్‌ను అడిగారు - ''ఇలా నగ్నంగా బహిరంగ ప్రదేశాల్లో స్నానం చేసే స్త్రీలను చూస్తూ కూర్చోవటం మాత్రం తప్పుగా భావిస్తారు'' అన్నాడు.

**నాటకం** ఒకటి థియేటర్లో ప్రదర్శించబడుతోంది. అదే మొదటి ప్రదర్శన గనుక నాటకం అయిపోయాక అభిమానులు ప్రశంసిస్తూ ఇస్తున్న పూలగుత్తులు అందుకుంటున్నాడు దర్శకుడు. ఆయన్ని అవమానించాలనుకున్న ఓ దురభిమాని పూలగుత్తికి బదులు కుళ్ళిపోయిన కేబేజీ అందించాడు. దర్శకుడు దాన్ని అందుకుని 'మీ అభిమానం చాలా గొప్పది. దీని సువాసన మిమ్మల్నెప్పుడూ నాకు గుర్తుకుతెస్తుంటుంది' అని మెత్తగా అంటించాడు నవ్వుతూ.

COMMENTS